# <u>పత్రికా ప్రకటన</u>

తేది.14.07.2018.

## <u>సెల్‌ఫోన్, మోటారు సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు నిందితుల అరెస్ట్</u>

***5 కేసుల్లో సుమారు రూ.58 వేల విలువైన 4 సెల్‌ఫోన్‌లు మరియు 3 మోటారు బైక్‌లు స్వాధీనం***

విజయవాడ నగరంలో ఇన్‌చార్జ్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు వివిధ దొంగతనాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.14.07.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఒక వ్యక్తి సెల్‌ఫోన్ మరియు మోటారు సైకిల్ దొంగతనానికి పాల్పడినట్లు మరియు ఆరుగురు వ్యక్తులు సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 5 కేసుల్లో నాలుగు సెల్‌ఫోన్‌లు, చోరీ చేయబడిన మోటారు బైక్, నేరాలకు ఉపయోగించిన రెండు మోటారు బైక్‌లు మొత్తం కలిపి సుమారు రూ.58 వేల విలువైన సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### <u>స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు :</u>

1) దొంగిలించిన మోటారు బైక్-1 మరియు నేరాలకు ఉపయోగించినవి -2

**మొత్తం -3 మోటారు బైక్‌లు**

2) స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్‌లు -4

**<u>మొత్తం విలువ : సుమారు రూ.58 వేలు</u>**

### <u>నిందితుల వివరాలు :</u>

1) భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి హెచ్‌బి కాలనీకి చెందిన 22 సం॥ల నిందితుడు **(ది.28.5.2018న బెయిల్‌పై విడుదలైన పాత నేరస్థుడు)**
2) రాజరాజేశ్వరిపేటకు చెందిన 19 సం॥ల నిందితుడు, 17 సం॥ల జువైనల్ మరియు ఎర్రకట్టకు చెందిన 16 సం॥ల మైనర్. **(గతంలో వీరిపై పాత కేసులు నమోదు కాలేదు)**
3) పెజ్జోనిపేటకు చెందిన 16 సం॥ల జువైనల్ మరియు పటమటలంక చెందిన 17 సం॥ల జువైనల్ మైనర్. **(గతంలో వీరిపై పాత కేసులు నమోదు కాలేదు)**
4) కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన 20 సంవత్సరాల నిందితుడు. **(పాత నేరస్థుడు)**

**<u>మొత్తం 7 మంది నిందితులు</u>**

**<u>భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో మోటారు బైక్, సెల్‌ఫోన్ దొంగతనం చేసిన నిందితుడు :</u>**

విజయవాడ భవానీపురం హెచ్‌బి కాలనీకి చెందిన 22 సం॥ల నిందితుడు పాత నేరస్తుడు. చెడు వ్యసనాలకు అలవాటుపడి సులబంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయడానికి నిందితుడు దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో 2018 సం॥లో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌ను మారుతాళంలో చోరీ చేయడం జరిగింది. అలాగే చోరీ చేసిన మోటారు బైక్‌ను ఉపయోగించుకుని ఇతను అదే సంవత్సరం భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ మాట్లాడుతున్న ఒక వ్యక్తి వద్ద నుండి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోవడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

**సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసిన ముగ్గురు స్నేహితులు :**

సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన 19 సం॥ల నిందితుడు మరియు మరో ఇద్దరు జువైనల్ స్నేహితులు. చెడు సహవాసాలతో తప్పుదారిపట్టిన ముగ్గురు కలసి డబ్బు కోసం సెల్‌ఫోన్ స్నాచింగ్ చేయడానికి సిద్దపడ్డారు. ఈ క్రమంలో 2018 సం॥లో సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్‌తో మాట్లాడుతున్న ఒక వ్యక్తి వద్దకు మోటారు సైకిల్‌పై వెళ్ళి అతని వద్ద నుండి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోవడం జరిగింది.

**మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు జువనైల్స్ :**

సత్యనారాయణపురం పెజ్జోనిపేట చెందిన జువనైల్ మరియు పటమటలంకకు చెందిన మరో జువనైల్ ఇద్దరు స్నేహితులు. చిన్నవయసులోనే చెడు అలవాట్లకులోనై సులబంగా డబ్బు సంపాదించేందుకు సెల్‌ఫోన్ స్నాచింగ్‌లను ఎంచుకున్నారు. ఈ క్రమంలో 2018 సం॥లో ఇద్దరు జువనైల్స్ మరియు పరారీలో ఉన్న మరో వ్యక్తి కలసి మోటారు బైక్‌పై వెళుతూ సెల్‌ఫోన్‌తో మాట్లాడుతున్న ఒక వ్యక్తి వద్ద నుండి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోవడం జరిగింది.

**అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు :**

విజయవాడ కృష్ణలంకకు చెందిన 20 సం॥ల నిందితుడు తన స్నేహితులతో కలసి చెడు వ్యసనాలకు అలవాటుపడ్డాడు. తేలిగ్గా డబ్బు సంపాదించి జల్సాలు చేయడానికి 2018 సం॥లో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తన స్నేహితులతో కలసి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న ఒక వ్యక్తి వద్ద నుండి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోవడం జరిగింది. జరిగిన దొంగతనంపై అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి దర్యాప్తులో భాగంగా సిసిఎస్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

మద్యం ఇతర చెడు వ్యసనాలకు బానిసలైన ఏడుగురు నిందితులు సులబంగా డబ్బు సంపాదించి జాల్సాలు చేయడానికి మోటారు బైక్ మరియు సెల్‌ఫోన్ స్నాచింగ్‌లను మార్గంగా ఎంచుకున్నారు. నిందితులు రాత్రి సమయంలో మోటారు బైక్‌పై నగరంలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ ఒంటరిగా సెల్‌ఫోన్ మాట్లాడే వారిని ఎంచుకుని, మోటారు బైక్‌పై వారి వద్దకు వెళ్లి అకస్మాత్తుగా వారి చేతుల్లో ఉన్న సెల్‌ఫోన్‌లు లాక్కుని మోటారు బైక్‌పై పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఒంటరిగా ఉండే వ్యక్తులను టార్గెట్‌గా చేసుకుని జరుగుతున్న సెల్‌ఫోన్ స్నాచింగ్‌లపై నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో చోరీ సొత్తును విక్రయించేందుకు ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్ వద్దకు నిందితుతు వచ్చిన సమయంలో వీరిని అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి చోరీ సొత్తును మరియు నేరాలకు ఉపయోగించిన మోటారు బైక్‌లను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--